www.ninadam.in
నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
EVENING 6 PM
డిజిటల్ ఎడిషన్
గురువారం ఏప్రిల్ 16 2026
ninadam.in




## తెలంగాణలో టాప్ 3 కులాలు ఇవే...
# నివేదిక విడుదల చేసిన ప్రభుత్వం

తెలంగాణ కుల సర్వే అధికారిక గణంకాలను విడుదల చేసిన ప్రభుత్వం

రాష్ట్రంలో 56.36 శాతంతో బీసీలదే అగ్రస్థానం అని వెల్లడి

జనాభా పరంగా మాదిగ, షేక్ ముస్లిం, ముదిరాజ్ తొలి మూడు స్థానాల్లో

ఓసీల్లో రెడ్డి, ఎస్టీల్లో లంబాడీల జనాభా అత్యధికం

దాదాపు 4 శాతం మంది ప్రజలు తమకు కులం లేదని వెల్లడించిన వైనం 2




# చారిత్రక ఘట్టానికి శ్రీకారం చుట్టిన కేంద్రం

## లోక్‌సభలో మహిళాబిల్లు, డీలిమిటేషన్ బిల్లులు

**డివిజన్ కోరిన విపక్ష సభ్యులు..స్పీకర్ అంగీకారం**

**సభ ఆమోదంతో బిల్లులు ప్రవేశ పెట్టిన కేంద్ర మంత్రి**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :** దేశంలో చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టేందుకు గురువారం పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమైంది. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లకు తుది రూపం ఇచ్చేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు కేంద్ర ప్రభుత్వం 3 బిల్లులను లోక్‌సభ ముందుకు తీసుకొచ్చింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన తర్వాత.. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్ షా వీటిని ప్రతిపాదించారు. అనంతరం వీటిని సభలో ప్రవేశపెట్టేందుకు చర్చ చేపట్టారు. ఈ బిల్లులను వ్యతిరేకించిన విపక్షాలు.. డివిజన్ ఓటింగ్‌కు పట్టుబట్టాయి. అందుకు స్పీకర్ ఓం బిర్లా సమ్మతించారు. డివిజన్ ఓటింగ్ నిర్వహించగా.. బిల్లును ప్రవేశపెట్టేందుకు మద్దతుగా 251 ఓట్లు పోలయ్యాయి. 185 మంది దీనికి వ్యతిరేకంగా ఓటేశారు. మెజార్టీ సాధించిన అనంతరం మధ్యాహ్నం 12 గంటల సమయంలో కేంద్రం ఈ మూడు బిల్లులను లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేసే బిల్లు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే బిల్లులను ఒకేసారి పరిశీలించి, ఆమోదించేలా లోక్‌సభ నిబంధన 66లోని ప్రొవైజోను సస్పెండు చేసి అనుమతించాలని కోరుతూ కేంద్ర మంత్రి మేఘ్‌వాల్ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు రాజ్యాంగ సవరణ బిల్లుతో ముడిపడి ఉన్నందున అనుమతించాలని అందులో కోరారు. ఈ బిల్లులపై చర్చకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు వీటిపై ఓటింగ్ నిర్వహించనున్నట్లు సభాపతి తెలిపారు. ఈ మూడింటిలో లోక్‌సభ సీట్లను 550 నుంచి గరిష్ఠంగా 850కి పెంచడంతో పాటు 2011 జనాభా లెక్కల ప్రకారమే దేశంలో డీలిమిటేషన్ పక్రియ చేపట్టే 131వ రాజ్యాంగ సవరణ బిల్లు, లోక్‌సభ- అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు అవసరమైన డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన మరో బిల్లు ఉన్నాయి. వీటిని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ప్రవేశపెట్టారు. ఇక, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాల పునర్విభజనకు అవకాశం కల్పించే ఇంకో బిల్లును హోంమంత్రి అమిత్ షా సభ ముందు ఉంచారు. వీటిపై లోక్‌సభలో 2



## మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

ఇందులో ఎలాంటి రాజకీయం లేదు

30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు

వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత

చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం

ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు

ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది

దీనిని విస్మరించే వారిని మహిళలలు క్షమించరు


ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు

డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు

మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోడీ ప్రసంగం

## మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఎవరికీ నష్టం లేదు,
# మహిళలకు 272 సీట్లు లభిస్తాయి

- మహిళా రిజర్వేషన్‌తో ఏ రాష్ట్రానికి, ఏ పురుషుడికి అన్యాయం జరగదన్న కేంద్రమంత్రి
- పార్లమెంటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అన్న అర్జున్ రామ్ మేఘ్ వాల్
- లోక్ సభ స్థానాలు 50 శాతం పెంచేలా నిర్ణయం తీసుకున్నామన్న కేంద్రమంత్రి



**ఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :** మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఎవరికీ నష్టం జరగదని, ఈ బిల్లు ద్వారా లోక్ సభలో మహిళలకు 272 సీట్లు లభిస్తాయని కేంద్రమంత్రి అర్జున్ రామ్ మేఘ్ వాల్ తెలిపారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు, డీలిమిటేషన్ ద్వారా నియోజకవర్గాలను పెంచేందుకు, పునర్విభజించేందుకు వీలుగా కేంద్రం మూడు బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టింది. అనంతరం వీటిపై చర్చ ప్రారంభించారు. అర్జున్ రామ్ మేఘ్ వాల్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి లేదా ఏ పురుషుడికి నష్టం జరగబోదని స్పష్టం చేశారు. పార్లమెంటు చరిత్రలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అన్నారు. మహిళా రిజర్వేషన్లను అమలు చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. 2

## తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే
# ప్రజలు రోడ్లపైకి వస్తారు

- డీలిమిటేషన్ లో తెలంగాణకు అన్యాయం జరగకుండా చూడాలన్న కవిత
- రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- దక్షిణాది రాష్ట్రాలను డీలిమిటేషన్ పేరుతో శిక్షించడం సరికాదని వ్యాఖ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 16, (నినాదం) :** తెలంగాణ ప్రాతినిధ్యాన్ని దెబ్బతీసేలా కేంద్రం అడుగులు వేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో కేంద్రం ప్రతిపాదించిన మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లులపై ఆమె తీవ్రంగా స్పందించారు. దేశవ్యాప్తంగా నియోజకవర్గాల సంఖ్య పెంచే ప్రక్రియలో భాగంగా తెలంగాణ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజలు రోడ్లపైకి వస్తారని, ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో తెలంగాణకు ఉన్న 3.13 శాతం ప్రాతినిధ్యాన్ని బేస్‌లైన్‌గా పరిగణించాలని, పునర్విభజన తర్వాత కూడా ఈ శాతం తగ్గకుండా చూడాలని కవిత డిమాండ్ చేశారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినప్పటికీ, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రాతినిధ్యం తగ్గితే అది 2



రాజ్యసభ సభ్యుడిగా
## వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం

- తనపై నమ్మకంతో కాంగ్రెస్ అవకాశం ఇచ్చిందన్న నరేందర్ రెడ్డి
- తెలంగాణ హక్కులపై సభలో పోరాటం చేస్తానని వెల్లడి
- ప్రమాణ స్వీకారం చేసిన కొత్తగా ఎన్నికైన సభ్యులు

ఏప్రిల్ 16, (నినాదం)
:తెలంగాణ కాంగ్రెస్ పార్టీ 2



## ప్రపంచ శాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలి

**అంతర్జాతీయ సంస్థలకు ప్రధాని మోదీ సూచన**

**ఆస్ట్రియా ఛాన్సెలర్‌తో కలిసి ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మోదీ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :** అంతర్జాతీయ సంస్థలు ప్రపంచశాంతికి ఎదురయ్యే సవాళ్ల పరిష్కారానికి కృషి చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచించారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్‌లలో సుస్థిర, సుదీర్ఘ శాంతి కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. ఆస్ట్రియా ఛాన్సెలర్ క్రిస్టియన్ స్టాకర్‌తో కలిసి ప్రధాని మోదీ ప్రెస్‌మీట్‌లో

## 2024లోనే ఎందుకు అమలు చేయలేదు

- కాంగ్రెస్ నేత కెసి వేణుగోపాల్ అభ్యంతరం
- కులగణన లేకుండా చేపట్టడంలో తొందరెందుకున్న అఖిలేశ్
- విపక్షాల అభ్యంతరాలను తోసిపుచ్చిన అమిత్ షా





## అశోకచక్రం ప్రదర్శనకు సంబంధించిన పిటిషన్ పై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు

- వారణాసిలోని ఒక కూడలిలో ఏర్పాటు చేసిన అశోకచక్రంను ఉదహరించిన పిటిషనర్
- సమాజానికి ఉపయోగపడే అంశాలను కోర్టు ముందుకు తీసుకురావాలన్న ధర్మాసనం
- ఇలాంటి అంశాలపై భావోద్వేగాలకు లోను కావాల్సిన అవసరం లేదని వ్యాఖ్య

2



## దేశాన్ని నిర్మించే దిశగా 'శక్తి' స్ఫూర్తితో సాగాలి

- మహిళా బిల్లు నేపథ్యంలో పవన్ కళ్యాణ్ పోస్ట్


**అమరావతి, ఏప్రిల్ 16, (నినాదం) :** భారతదేశం ఈరోజు నారీ శక్తిని గౌరవిస్తూ దేశంలోని మహిళలు వివిధ రంగాల్లో సాధిస్తున్న అసాధారణ విజయాలను వేడుక చేసుకుంటోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లును కేంద్రం ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పవన్ ఎక్స్ వేదికగా స్పందించారు. చెస్ బోర్డు నుంచి ఒలింపిక్ పోడియం వరకు భారతీయ మహిళలు దేశానికి స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల సైప్రస్‌లో జరిగిన మహిళల క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఆర్.వైశాలి చరిత్ర 2

## నిప్పుల కొలిమిలా తెలుగు రాష్ట్రాలు

- రోజురోజుకూ పెరుగుతున్న ఎండల తీవ్రత
- భానుడి భగభగలతోఇంటికే పరిమితం అయిన జనం
- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 16, (నినాదం) :** ఎండల తీవ్రతతో తెలుగు రాష్ట్రాలు నిప్పుల కొలిమిగా మారాయి. గత నెల రోజులుగా ఆయా ప్రాంతాల్లో విభిన్న 2



## కేరళలో లోక్ సభ స్థానాలను తగ్గించమని రేవంత్ రెడ్డి కోరాలి

కేరళలో 20 లోక్ సభ స్థానాలు ఉంటే తెలంగాణలో 17 ఉన్నాయన్న రాంచందర్ రావు

**హైదరాబాద్, ఏప్రిల్ 16, (నినాదం) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సవాల్ విసిరారు. కేరళలో 20 లోక్ సభ స్థానాలు ఉంటే, తెలంగాణలో 17 మాత్రమే ఉన్నాయని గుర్తు చేశారు. 2

## ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే సభలో ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చేవాళ్లు

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని తేజస్వి సూర్య కించపరిచారన్న హరీశ్


- తెలంగాణ త్యాగాల పునాదులపై ఏర్పడిందని వ్యాఖ్య
- రక్తపాతంతో కూడిన విభజనతో తెలంగాణను పోలుస్తారా అని మండిపాటు
- మోదీ బాటలో నడుస్తూ తేజస్వి విషం చిమ్ముతున్నారని ఆగ్రహం



**హైదరాబాద్, ఏప్రిల్ 16, (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య, వెంటనే బహిరంగ క్షమాపణ 2

నినాదం
తెలుగు దిన పత్రిక
నిఖార్సైన జర్నలిజం
గురువారం ఏప్రిల్ 16 2026
ninadam.in
EVENING 6 PM
డిజిటల్ ఎడిషన్





## నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరైన నారా లోకేశ్...

- నూతన వధూవరులు ప్రజయ్ సేనారెడ్డి, జాహ్నవిలను ఆశీర్వదించిన లోకేశ్
- వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుక

**నెల్లూరు, ఏప్రిల్ 16, (నినాదం) :** ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బుధవారం నెల్లూరులో పర్యటించారు. నెల్లూరు నగరాభివృద్ధి సంస్థ (నుడా) ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుక వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్.. నూతన వధూవరులు ప్రజయ్ సేనారెడ్డి, డాక్టర్ జాహ్నవిలను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి లోకేశ్ రాకతో వేడుక ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఆయనను చూసేందుకు, పలకరించేందుకు పలువురు ఆసక్తి చూపారు. పలువురు పోటీలు పడి లోకేశ్ తో సెల్ఫీ ఫోటోలు దిగారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను మంత్రి లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేయడంతో వైరల్ అయ్యాయి. కార్యక్రమంలో భాగంగా కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబ సభ్యులతో లోకేశ్ కాసేపు ముచ్చటించారు.




## ఏపీలో నేటి నుంచి జనగణన

- నేటి నుంచే ఏపీలో జనగణన-2027 తొలిదశ ప్రక్రియ
- చరిత్రలో తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో జనగణన
- ప్రజల కోసం కొత్తగా స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) సదుపాయం
- తప్పుడు సమాచారం ఇస్తే క్రిమినల్ చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిక

**అమరావతి, ఏప్రిల్ 16, (నినాదం) :** ఎన్యూమరేటర్లుగా 80 శాతం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల నియామకం ప్రపంచంలోనే అతిపెద్ద గణాంక కార్యక్రమమైన భారత జనగణన-2027కు ఏపీలో రంగం సిద్ధమైంది. తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్న ఈ బృహత్తర కార్యక్రమంలో మొదటి దశ ఇవాళ్టి నుంచి ప్రారంభం కానుంది. తొలి విడతలో భాగంగా ఇళ్ల జాబితా, గృహ గణన (హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్) చేపడుతున్నట్లు రాష్ట్ర జనగణన డైరెక్టర్ జె. నివాస్ తెలిపారు. బుధవారం అమరావతి సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈసారి జనగణన ప్రక్రియలో ప్రజలే స్వయంగా తమ వివరాలు నమోదు చేసుకునేందుకు 'స్వీయ గణన' (సెల్ఫ్ ఎన్యూమరేషన్) సదుపాయాన్ని కల్పించినట్లు నివాస్ వెల్లడించారు. రాష్ట్రంలో ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు ఈ అవకాశం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ప్రజలు ఈ విధానాన్ని వినియోగించుకోవచ్చని లేదా ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు వారికి సహకరించవచ్చని కోరారు. ప్రజలు ఇచ్చే సమాచారం అత్యంత భద్రంగా ఉంటుందని, ఎలాంటి ఆందోళన అవసరం లేదని భరోసా ఇచ్చారు. జనగణన విధులకు ఆటంకం కలిగించినా లేదా ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం అందించినా క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేటర్లుగా 80 శాతం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులనే నియమించినట్లు స్పష్టం చేశారు. మిగిలిన 20 శాతం ఇతర శాఖల ఉద్యోగులు ఈ విధుల్లో పాల్గొంటారని వివరించారు.

## పిఠాపురానికి 'సెలక్షన్ గ్రేడ్' హోదా.. పవన్ చొరవతో కీలక నిర్ణయం

- సెకండ్ గ్రేడ్ నుంచి అప్‌గ్రేడ్ చేస్తూ అధికారికంగా ఉత్తర్వుల జారీ
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో వేగంగా పూర్తయిన ప్రక్రియ
- హోదా పెంపుతో పెరగనున్న నిధులు.. మెరుగవనున్న మౌలిక వసతులు
- త్వరలో కమిషనర్‌గా గ్రూప్-1 స్థాయి అధికారి నియామకం



**అమరావతి, ఏప్రిల్ 16, (నినాదం) :** డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పిఠాపురం మున్సిపాలిటీని సెకండ్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌కు పెంచుతూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ హోదా పెంపుతో పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన మరింత వేగవంతం కానుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపినట్లు తెలుస్తోంది. పిఠాపురం మున్సిపల్ కౌన్సిల్, ప్రత్యేక అధికారి పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించింది. 2021 నుంచి 2025 వరకు మున్సిపాలిటీ ఆదాయ, వ్యయాల రికార్డులను సమీక్షించిన అనంతరం, సెలక్షన్ గ్రేడ్‌కు అర్హత ఉందని నిర్ధారించి ఈ నిర్ణయం తీసుకుంది. సాధారణంగా రూ.8 కోట్లకు పైగా వార్షిక ఆదాయం ఉన్న మున్సిపాలిటీలకు సెలక్షన్ గ్రేడ్ హోదా కల్పిస్తారు. ఈ హోదా పెంపుతో పిఠాపురం అభివృద్ధికి మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ఇకపై గ్రూప్-1 స్థాయి అధికారి కమిషనర్‌గా బాధ్యతలు చేపడతారు. మున్సిపాలిటీలో ఉద్యోగుల సంఖ్య పెరగడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రత్యేక నిధులు భారీగా అందనున్నాయి. తద్వారా పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనులు వేగవంతం కానున్నాయి. 1957లో మున్సిపాలిటీగా ఏర్పడిన పిఠాపురం, ఆధ్యాత్మికంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడి పాదగయ క్షేత్రం, కుక్కుటేశ్వరస్వామి, పురుహూతికా దేవి శక్తిపీఠం, శ్రీపాద వల్లభుల ఆలయాలకు దేశవ్యాప్తంగా భక్తులు వస్తుంటారు. పెరిగిన జనాభా, భక్తుల రద్దీతో మున్సిపాలిటీ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఇటీవల కాలంలో పిఠాపురం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇప్పటికే 'పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ' (పీఏడీఏ)ని ఏర్పాటు చేసింది. అలాగే కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్' పథకం కింద పిఠాపురం రైల్వే స్టేషన్ ఆధునీకీకరణకు రూ.37.25 కోట్లు మంజూరు చేయడం గమనార్హం. ఇప్పుడు మున్సిపాలిటీ హోదా పెంపుతో అభివృద్ధి మరింత ఊపందుకోనుంది.



## కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- 8 మంది భక్తుల మృతి
- మంత్రాలయం సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం
- బొలెరో వాహనాన్ని ఢీకొట్టిన రెడీమిక్స్ లారీ
- మరో 12 మందికి తీవ్ర గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తుండగా ఘటన

**కర్నూలు, ఏప్రిల్ 16, (నినాదం) :** కర్నూలు జిల్లా మంత్రాలయం మండలంలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీ రాఘవేంద్రస్వామి వారి దర్శనానికి వెళుతున్న భక్తుల వాహనం ప్రమాదానికి గురవడంతో 8 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. కర్ణాటకలోని చిక్‌మగళూరుకు చెందిన కొందరు భక్తులు బొలెరో వాహనంలో మంత్రాలయం బయలుదేరారు. వీరి వాహనం చిలకలడోన గ్రామ సమీపానికి రాగానే, ఎదురుగా వస్తున్న రెడీమిక్స్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు బొలెరో వాహనం నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో మృతిచెందిన వారిని, గాయపడిన వారిని కర్ణాటక వాసులుగా పోలీసులు గుర్తించారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రికి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## జగన్ బతుకే ఒక అరాచకం

- మంత్రి కొల్లు రవీంద్ర ఫైర్
- ఐదేళ్లు జువ్వలదిన్నె హార్బర్‌ను అడ్డుకున్నది జగనే అని ఆరోపణ
- మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీశారని ఘాటు వ్యాఖ్యలు
- దేశ రక్షణ సంస్థను వ్యతిరేకించడం జగన్ దుర్మార్గపు ఆలోచన అని ఘాటు విమర్శలు
- గొడ్డలి రాజకీయమే జగన్ విధానమని తీవ్ర స్థాయిలో ధ్వజం



**అమరావతి, ఏప్రిల్ 16, (నినాదం) :** వైసీపీ అధినేత జగన్ నిన్న జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యల పట్ల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో స్పందించారు. జగన్ బతుకే ఒక అరాచకమని, ఆయనకు అభివృద్ధి చేయడం తెలియదని, గొడ్డలి రాజకీయమే తెలుసని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుండటాన్ని చూసి ఓర్వలేకే జగన్ కులాల మధ్య చిచ్చుపెట్టి అల్లర్లు సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. గురువారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ విషయంలో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని రవీంద్ర మండిపడ్డారు. "ఐదేళ్ల పాటు నిధులు, బిల్లులు ఇవ్వకుండా హార్బర్ నిర్మాణాన్ని అడ్డుకుని, మత్స్యకారుల జీవనోపాధిని దెబ్బతీసింది జగన్. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చాక పనులు వేగవంతం చేసి, 901 మీటర్ల జెట్టీ, కోల్డ్ స్టోరేజ్‌లతో ఆధునిక హార్బర్‌గా పూర్తి చేస్తుంటే.. మత్స్యకారులను రెచ్చగొట్టేలా అసత్యాలు మాట్లాడుతున్నారు" అని విమర్శించారు.

దేశ రక్షణ సంస్థపై జగన్ వైఖరి దుర్మార్గం జువ్వలదిన్నెలో దేశ రక్షణకు కీలకమైన 'సాగర్ డిఫెన్స్' సంస్థకు కేంద్ర అనుమతితో భూమి కేటాయిస్తే, దానిని తరిమికొడతాననడం జగన్ దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమని కొల్లు రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "తల్లి, చెల్లిని వెళ్లగొట్టారు, సొంత బాబాయినే వేసేశారు. ఇప్పుడు దేశ రక్షణ సంస్థను కూడా తరిమికొడతానంటున్నారు. అంటే జగన్‌కు దేశం మీద కూడా భక్తి లేదు. ఆయనకు తెలిసింది గొడ్డలి పార్టీ, గొడ్డలి గుర్తు.. నరుక్కుంటూ పోవడమే" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

### అభివృద్ధి, పెట్టుబడులకు జగన్ శత్రువు

గత ఐదేళ్లలో 800 పరిశ్రమలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర జగన్‌దని రవింద్ర ఆరోపించారు. "కియా, అమరరాజా వంటి సంస్థలను బెదిరించి పొరుగు రాష్ట్రాలకు పంపారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారు. నేను వస్తే చట్టాలు మార్చేస్తానంటూ పెట్టుబడిదారులను మళ్లీ భయపెట్టాలని చూస్తున్నారు. విధ్వంసమే నైజంగా ఉన్న జగన్‌ను ప్రజలు నమ్మకే 11 సీట్లకు పరిమితం చేశారు" అని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, జీవో 217ను రద్దు చేసి, వేట నిషేధ భృతిని పెంచి, వారికి అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

### తమిళనాడు బోట్ల విడుదల అంశంలో జగన్ దుష్ప్రచారం

తమిళనాడు మత్స్యకారుల బోట్లను పట్టుకున్న తర్వాత, వాటిని యువనేత నారా లోకేశ్ చెప్పడం వల్లే పోలీసులు విడుదల చేశారని జగన్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవం, దురదృష్టకరం అని కొల్లు రవీంద్ర కొట్టిపడేశారు. ఈ అంశాన్ని రాజకీయంగా మార్చి లబ్ది పొందాలని జగన్ ప్రయత్నించడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి, ఈ బోట్ల విషయంలో స్థానిక గ్రామాల ప్రజలు జోక్యం చేసుకున్నారని వెల్లడించారు. "ఇది మా గ్రామాల మధ్య ఉన్న సమస్య. మేమే చర్చించుకుని పరిష్కరించుకుంటాం" అని వారు కోరారని తెలిపారు. వారి అభిప్రాయాన్ని, ఐక్యతను గౌరవిస్తూ, వారి నిర్ణయం ప్రకారమే మేము ముందుకు వెళ్లాం... అంతేకానీ, ఇందులో లోకేశ్ గారి ప్రమేయం ఉందనడం పచ్చి అబద్ధం అని కొల్లు రవీంద్ర వివరించారు. "నిజానికి, సముద్ర గస్తీ విషయంలో గత జగన్ ప్రభుత్వ హయాంలోనే తీవ్ర నిర్లక్ష్యం జరిగింది. 2017 వరకు ఇతర రాష్ట్రాల బోట్లు రాకుండా మెరైన్ బోట్లు గస్తీ కాస్తుండేవి. కానీ 2019 తర్వాత ఆ గస్తీ పూర్తిగా నిలిచిపోయింది.

బోట్ల రిపేర్లు, మెయింటెనెన్స్‌కు నిధులు ఇవ్వకపోవడం, సిబ్బందిని తొలగించడం వంటి చర్యలతో సముద్ర సరిహద్దులు బలహీనపడ్డాయి. ఆ కారణంగానే తమిళనాడు బోట్లు మన సముద్ర జలాల్లోకి చొరబడి మత్స్య సంపదను దోచుకుపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గుర్తించిన వెంటనే చంద్రబాబు నాయుడు గారు, నారా లోకేశ్ గారు అధికారులను అప్రమత్తం చేశారు. తక్షణమే 650 హార్స్ పవర్ ఇంజిన్లతో కూడిన స్పీడ్ బోట్లను ఏర్పాటు చేసి గస్తీని పటిష్టం చేశాం. అక్రమంగా ప్రవేశిస్తున్న బోట్లను నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాం. వాస్తవాలు ఇలా ఉంటే, జగన్ మాత్రం నిజాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

## అమరావతి ఓఆర్ఆర్‌పై స్టేకు హైకోర్టు నిరాకరణ.. పిటిషన్ ఉద్దేశంపై కీలక వ్యాఖ్యలు

- అమరావతి ఓఆర్ఆర్ నిర్మాణాన్ని నిలిపివేయలేమని తేల్చిచెప్పిన హైకోర్టు
- పిటిషన్ సదుద్దేశంతోనే వేశారా? అని అనుమానం వ్యక్తం చేసిన ధర్మాసనం
- మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టీకరణ
- రైతు అభ్యర్థనను తిరస్కరించిన కోర్టు.. విచారణ రెండు వారాలకు వాయిదా




**అమరావతి, ఏప్రిల్ 16, (నినాదం) :** అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై (పిల్) స్టే ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిరాకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపలేమని స్పష్టం చేస్తూ, పిటిషనర్ ఉద్దేశంపై అనుమానం వ్యక్తం చేసింది. కృష్ణా జిల్లా ఆత్కూరు గ్రామానికి చెందిన కన్నిగంటి ఆంజనేయ ప్రసాద్ అనే రైతు, ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై నిన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఓఆర్ఆర్ ఎక్కడ నిర్మించాలో ఒక రైతు ఎలా నిర్ణయిస్తారు? అని ప్రశ్నించింది. ఇటీవల కాలంలో చాలా ప్రజాప్రయోజన వ్యాజ్యాలు రాజకీయ దురుద్దేశాలతో దాఖలవుతున్నాయని, ఈ పిల్ కూడా నిజమైన సదుద్దేశంతోనే వేశారా? అనే అనుమానం కలుగుతోందని వ్యాఖ్యానించింది. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల విషయంలో న్యాయస్థానాలు జోక్యం చేసుకోబోవని ధర్మాసనం తేల్చిచెప్పింది. కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోరడంతో, హైకోర్టు తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. అయితే, నిర్మాణ పనులు కొనసాగించుకోవచ్చని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఏఐ) స్పష్టం చేసింది.

## లోకేశ్‌కు పవన్ కల్యాణ్ అభినందనలు

- కొత్త బాధ్యతల్లో రాణించాలని ఆకాంక్ష




**అమరావతి, ఏప్రిల్ 16, (నినాదం) :** తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేశ్‌కు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేశ్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ కొత్త బాధ్యతల్లో ఆయన విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో మంత్రిగా ఇప్పటికే తనదైన ముద్ర వేస్తున్న లోకేశ్, ఇప్పుడు పార్టీ పరంగా కీలకమైన బాధ్యతలు చేపట్టడం శుభపరిణామమని పేర్కొన్నారు. నారా లోకేశ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ మరింత శక్తిమంతంగా ముందుకు సాగాలని, యువతకు ఆదర్శంగా నిలవాలని పవన్ కల్యాణ్ కోరుకున్నారు. ఇప్పటికే తన శాఖల ద్వారా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్న ఆయన, పార్టీని కూడా అదే స్థాయిలో బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోనూ, పార్టీలోనూ లోకేశ్ తన సమర్థతను చాటుకుంటారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని పవన్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## కాకినాడ సెజ్‌కు మరో భారీ పరిశ్రమ.. రూ.700 కోట్ల పెట్టుబడితో ప్లాంట్

- రూ.700 కోట్ల పెట్టుబడితో చెన్నై చెన్నైకి చెందిన గ్రీన్ కోక్ ఎనర్జీ ప్లాంట్
- ప్రత్యక్షంగా, పరోక్షంగా 2000 మందికి ఉపాధి అవకాశం
- స్టీల్ ఉత్పత్తిలో వాడే మెటలర్జికల్ కోక్‌ను తయారు చేయనున్న కంపెనీ

**కాకినాడ, ఏప్రిల్ 16, (నినాదం) :** ఏపీలో పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలనిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా కొత్త పరిశ్రమలను నెలకొల్పే దిశగా చేపడుతున్న చర్యలు ఫలిస్తున్నాయి. తాజాగా కాకినాడ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) పరిధిలో మరో భారీ పరిశ్రమ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. చెన్నైకి చెందిన గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.700 కోట్ల పెట్టుబడితో ఇక్కడ పరిశ్రమను స్థాపించనుంది. ఈ మేరకు గ్రీన్ కోక్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, కాకినాడ సెజ్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదిరింది. గ్రీన్ కోక్ ఎనర్జీ ఎండీ నటరాజన్, సెజ్ ఎండీ, సీఈవో రామ్‌రెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ పరిశ్రమ ద్వారా స్టీల్ ఉత్పత్తిలో కీలకమైన మెటలర్జికల్ కోక్‌ను తయారు చేస్తారు. కాకినాడ సెజ్‌లోని ఏవీ నగరం సమీపంలో సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ప్రత్యక్షంగా, మరో వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.




తద్వారా కాకినాడ జిల్లాలోని తొండంగి, ఉప్పాడ మండలాల పరిధిలో పారిశ్రామిక కార్యకలాపాలు మరింత విస్తరించనున్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఇటీవలే అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయడం దీనికి నిదర్శనం. ఇప్పుడు కాకినాడ సెజ్‌లో మరో కీలక పరిశ్రమ రావడం పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తోంది. ఇప్పటికే కాకినాడ సెజ్‌లో అరబిందో ఫార్మాకు చెందిన లైఫియస్, క్యూలే, పోర్టు పరిశ్రమలు ఉన్నాయి. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రూ.2,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన లైఫియస్ ఫార్మా పరిశ్రమ ప్రారంభమైంది. ఇప్పుడు గ్రీన్ కోక్ ఎనర్జీ రాకతో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుంది. సెజ్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తూ, మరిన్ని కంపెనీలను ఆకర్షించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. త్వరలోనే మరిన్ని పరిశ్రమలు రాష్ట్రానికి రానున్నాయని ప్రభుత్వ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# నినాదం

తెలుగు దిన పత్రిక

నిఖార్సైన జర్నలిజం

EVENING 6 PM

డిజిటల్ ఎడిషన్

గురువారం ఏప్రిల్ 16 2026

ninadam.in







## 13 ఏళ్ల కనిష్ఠానికి మారుతి సుజుకి మార్కెట్ వాటా...

- మారుతి జోరుకు బ్రేకులు.. భారీగా తగ్గిన మార్కెట్ వాటా
- వరుసగా మూడో ఏడాది కూడా అమ్మకాల్లో తగ్గుదల నమోదు
- ఎస్‌యూవీ సెగ్మెంట్‌లో రాణించకపోవడమే ప్రధాన కారణంగా విశ్లేషణ
- మరోవైపు కంపెనీకి రూ. 5,786 కోట్ల ఆదాయపు పన్ను నోటీసులు

**ఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :**

దేశీయ ఆటోమొబైల్ రంగంలో ఒకప్పుడు తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన మారుతి సుజుకీ ఇండియా పట్టు నెమ్మదిగా సడలుతోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ మార్కెట్ వాటా 13 ఏళ్ల కనిష్ఠ స్థాయి అయిన 39.26 శాతానికి పడిపోయింది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (సియామ్) విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. మారుతి సుజుకీ మార్కెట్ వాటా తగ్గడం ఇది వరుసగా మూడో ఏడాది కావడం గమనార్హం. ఒకప్పుడు దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్‌లో దాదాపు సగం వాటాను కలిగి ఉన్న మారుతి, గత మూడేళ్లలో గణనీయంగా వెనుకబడింది. ముఖ్యంగా వేగంగా వృద్ధి చెందుతున్న స్పోర్ట్స్ యుటిలిటీ వెహికల్ (ఎస్‌యూవీ) సెగ్మెంట్‌లో కంపెనీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడమే ఈ క్షీణతకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రస్తుతం దేశీయ ప్యాసింజర్ వాహనాల మార్కెట్‌లో ఎస్‌యూవీల వాటా 67 శాతానికి చేరగా, ఈ విభాగంలో మారుతీ వాటా 25 శాతం లోపే ఉండటం గమనార్హం. జిమ్నీ, విక్టోరిస్ వంటి కొత్త మోడళ్లను విడుదల చేసినా ఆశించిన ఫలితాలు రాలేదు. మరోవైపు, వ్యాగనార్, స్విఫ్ట్, బాలెనో వంటి మోడళ్లతో చిన్న కార్ల (సబ్-4 మీటర్) సెగ్మెంట్‌లో మారుతి 67 శాతం వాటాతో తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. అయితే, ఈ విభాగంలో వృద్ధి రేటు కేవలం 2 శాతం లోపే ఉండగా, ఎస్‌యూవీ సెగ్మెంట్ 11 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదిలా ఉండగా, ఇటీవల కంపెనీకి ఆదాయపు పన్ను శాఖ నుంచి రూ. 5,786 కోట్ల డిమాండ్‌తో డ్రాఫ్ట్ అసెస్‌మెంట్ ఆర్డర్ అందింది. అయితే, ఈ నోటీసు వల్ల తమ ఆర్థిక లేదా కార్యకలాపాల పనితీరుపై ఎలాంటి ప్రభావం ఉండదని కంపెనీ స్పష్టం చేసింది. నిబంధనల ప్రకారం డిస్ప్యూట్ రిజల్యూషన్ ప్యానెల్ ముందు తమ అభ్యంతరాలను దాఖలు చేస్తామని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది.



## రేవంత్ రెడ్డి వాదన విని తెలంగాణ ప్రజలు నవ్వుతున్నారు

- డీలిమిటేషన్‌కు జీఎస్‌డీపీని ముడిపెట్టడం మూర్ఖత్వమన్న తేజస్వీ సూర్య
- నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని హామీ
- ఏపీ, తెలంగాణలను కాంగ్రెస్ విభజించిన తీరు బ్రిటీష్ కంటే దారుణంగా ఉందని వ్యాఖ్య
- కాంగ్రెస్ చేసిన విభజన కారణంగా ఏపీ, తెలంగాణ మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం ఉందన్న ఎంపీ

**ఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :**

డీలిమిటేషన్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వితండవాదం చేస్తున్నారని, ఆయన చెబుతున్నది విని తెలంగాణ ప్రజలు కూడా నవ్వుతున్నారని బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య అన్నారు. రాష్ట్రాల జీఎస్‌డీపీ ఆధారంగా లోక్ సభ సీట్ల సంఖ్యను పెంచాలన్న రేవంత్ రెడ్డి ప్రతిపాదనపై ఆయన మండిపడ్డారు. సీట్ల పెంపునకు, జీఎస్‌డీపీ ముడిపెట్టాలన్న తెలంగాణ సీఎం సలహా అత్యంత మూర్ఖంగా ఉందని అన్నారు. అసలు ఆయనకు ఆ సలహా ఎవరిచ్చారో కానీ అందరూ నవ్వుతున్నారని చురక అంటించారు. లోక్ సభలో 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విపక్ష పార్టీలు, దక్షిణాది పార్టీల వ్యాఖ్యలను సూర్య తప్పుబట్టారు. డీలిమిటేషన్‌పై విపక్షాల వాదన అర్థరహితంగా ఉందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదని హామీ ఇచ్చారు. డీలిమిటేషన్‌పై ప్రతిపక్షాలు దక్షిణాది రాష్ట్రాల ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల ఆదాయం అనేది ప్రతి సంవత్సరం మారుతుందని తెలిపారు. దానిని డీలిమిటేషన్‌కు ప్రాతిపదికగా తీసుకోవాలని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఆదాయం ప్రకారం ఓట్లు లేదా ప్రాతినిధ్యం ఇవ్వాలనుకుంటే దేశంలో అత్యధిక ఆదాయం ఉన్న అంబానీకి లక్ష ఓట్లు ఇవ్వవలసి వస్తుందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాలు మహిళా రిజర్వేషన్ బిల్లును పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పుడు కూడా మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడానికే చూస్తున్నాయని అన్నారు. డీలిమిటేషన్‌ను సాకుగా చూపి మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వేగంగా అమలు చేద్దామంటే విపక్షాలు యూటర్న్ తీసుకుంటున్నాయని అన్నారు. కాంగ్రెస్ నాడు అత్యంత దారుణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను విభజించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన విభజన బ్రిటిష్ వారి కంటే దారుణంగా ఉందని అన్నారు. ఏపీ, తెలంగాణ విభజనను కాంగ్రెస్ పాకిస్థాన్, భారత్ విభజనతో పోల్చారు. విభజన సమయంలో కాంగ్రెస్ అనుసరించిన విధానం వల్ల రెండు రాష్ట్రాల మధ్య నేటికీ ఘర్షణ వాతావరణం నెలకొందని అన్నారు.

## శిరస్త్రాణం... శ్రీరామరక్ష

### బిజైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

**మంచిర్యాల, ఏప్రిల్ 16 (నినాదం):**




వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోవచ్చని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో శ్రీరాంపూర్ రోడ్డు ప్రమాదాల నివారణకు అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని చిన్న నిర్లక్ష్యం నిండు జీవితాన్ని బలిచేస్తుందన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాల పాలై కుటుంబాలను రోడ్డు పాలు చేసుకోవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెంట్, సీటు బెల్ట్ ధరించాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నపడకూడదని పేర్కొన్నారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ప్రమాదాలకు కారణం అని పేర్కొన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడరాదని సూచించారు. లారీ డ్రైవర్లు సుదూర ప్రాంతాలకు ప్రయాణించినప్పుడు మధ్యలో కొంతసేపు సేదా తీరాలని పేర్కొన్నారు. రోజంతా డ్రైవింగ్ చేయడం ప్రమాదకరం అని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపకూడదని, ఒకవేళ నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లైసెన్స్ లు లేకుండా వాహనలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ అశోక్, ఎస్ఐలు సంతోష్, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఎం పై భగ్గుమన్న భక్తులు...

### - భూపాలపల్లిలో హిందూ సంఘాలు, హనుమాన్ భక్తుల ఆందోళన



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 16(నినాదం):**

హనుమాన్ మాలధారణలో ఉన్న విద్యార్థిని పాఠశాలలోకి అనుమతించకుండా దుర్భాషలాడిన ప్రధానోపాధ్యాయురాలు పై హనుమాన్ భక్తులు, హిందూ సంఘాలు భగ్గుమన్నాయి. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ఓంకార్ అనే విద్యార్థి హనుమాన్ మాల ధరించి బుధవారం పాఠశాలకు రావడంతో హెచ్ఎం ఝాన్సీ రాణి విద్యార్థిని పాఠశాలలోకి అనుమతించకుండా విద్యార్థితో పాటు తల్లిదండ్రులను దూషించిన విషయం విధితమే. కాగా ఈ విషయమై గురువారం హిందూ సంఘాలు, హనుమాన్ భక్తులు పాఠశాలకు చేరుకొని సంఘటనపై ఆరా తీశారు. మాల ధారణ విద్యార్థిని పాఠశాలలోకి, పరీక్షలకు ఎందుకు అనుమతించడం లేదని హెచ్ఎం ని ప్రశ్నించారు. మాలాధారణ దుస్తులు ధరించి పాఠశాలకు వస్తే ససేమేరా అనుమతించబోమని హెచ్ఎం హిందూ సంఘాల నాయకులు, భక్తులకు తేల్చి చెప్పారు. దీంతో వారు ఇరువురి మధ్య స్వల్ప వాగ్విద్వాదం నెలకొంది. అనంతరం హిందూ సంఘాల నాయకులు, భక్తులు పాఠశాల ఎదుట నిరసన చేపట్టి ఆందోళన దిగారు. హెచ్ఎం వ్యవహార శైలి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని వారు ఆరోపించారు. విద్యాశాఖ, సింగరేణి అధికారులు స్పందించి మలాధారణ విద్యార్థిని పాఠశాలలో అనుమతించి పరీక్షలు రాసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న హెచ్ఎం ను వెంటనే విధుల నుండి తొలగించాలని సంఘాల నాయకులు, భక్తులు డిమాండ్ చేశారు.

## మోసపూరిత ఖాతాల అంశం...
## అనిల్ అంబానీకి సుప్రీంకోర్టులో చుక్కెదురు

- రిలయన్స్ కమ్యూనికేషన్స్ రుణ ఖాతాలను మోసపూరిత ఖాతాలుగా ప్రకటించిన బ్యాంకులు
- మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు అనుమతించిన బాంబే హైకోర్టు



**ఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :**

సుప్రీంకోర్టులో సవాల్ చేసిన అనిల్ అంబానీ రిలయన్స్ కమ్యూనికేషన్స్ గ్రూప్ కంపెనీల రుణ ఖాతాలను మోసపూరితమైనవిగా పేర్కొనడాన్ని సవాల్ చేస్తూ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందిన మోసపూరిత ఖాతాల విషయంలో చర్యలకు బాంబే హైకోర్టు అనుమతించడాన్ని ఆయన సవాల్ చేయగా, సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తన నిర్ణయాన్ని ప్రకటించింది. అయితే బ్యాంకులిచ్చిన షోకాజ్ నోటీసులపై హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ వద్ద తన వాదనలు వినిపించుకోవడానికి అనిల్ అంబానీకి అనుమతిచ్చింది. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని హైకోర్టుకు సూచించింది. బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, ఐడీబీఐ బ్యాంకులు రిలయన్స్ ఇండస్ట్రీస్ ఖాతాలను మోసపూరితమైనవిగా ప్రకటించాయి. బ్యాంకులు చేసిన ప్రకటనపై అనిల్ అంబానీ బాంబే హైకోర్టులో సవాల్ చేశారు. విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్, వాటిపై స్టే విధించడంతో పాటు భవిష్యత్తులో చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇచ్చింది. మోసపూరిత ఖాతాలుగా గుర్తించే విషయంలో ఆర్బీఐ మార్గదర్శకాలు పాటించలేదని పేర్కొంది. దీనితో మూడు బ్యాంకులు అప్పీలుకు వెళ్లాయి. విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్, సింగిల్ బెంచ్ ఉత్తర్వులను కొట్టివేసింది. ఈ క్రమంలో అనిల్ అంబానీ డివిజన్ బెంచ్ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా, చుక్కెదురైంది.

## విపక్షాల ఐక్యతకు పరీక్షా కాలం

- మహిళా బిల్లుపై పరస్పర విరుద్ధ వాదనలు
- ఎన్నికల ప్రచారంలో బిజీగా టీఎంసీ ఎంపీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :**



పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల నేపథ్యంలో విపక్ష కూటమిలో విభేదాలు బయటపడుతున్నట్టు తెలుస్తోంది. అలాగే వారి మధ్య ఐక్యత లేదని స్పష్టం అవుతోంది. బిల్లును వ్యతిరేకిస్తే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా వారిని వెన్నాడుతోంది. పార్లమెంట్‌లో ఈ కీలక బిల్లులపై ఓటింగ్‌కు ముందు జరిగిన సమావేశంలో వివిధ పార్టీలు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేయడమే దీనికి కారణం. కేంద్రం తీసుకొస్తున్న ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, అసెంబ్లీలలో మహిళలకు రిజర్వేషన్ అమలును వేగవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే.. ఈ పక్రియను డీలిమిటేషన్‌తో అనుసంధానం చేయడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అందరూ పార్లమెంట్‌కు హాజరుకావడం కష్టమవుతోందని ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యురాలు సాగరికా ఘోష్ తెలిపారు. అయితే.. టీఎంసీ వైఖరిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. విపక్ష ఎంపీలు ఓటింగ్‌కు హాజరు కాకపోతే అది ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినట్లే అవుతుందని హెచ్చరించినట్టు సమాచారం. అన్ని పార్టీలు తప్పనిసరిగా హాజరై బిల్లును వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇదిలా ఉండగా.. తమిళనాడులోనూ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నప్పటికీ డీఎంకే ఎంపీలు పూర్తి స్థాయిలో హాజరవుతారని ఆ పార్టీ ప్రతినిధి టీఆర్.బాలు స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తాము వ్యతిరేకం కాదని కొందరు విపక్ష నేతలు ఇప్పటికే తమ అభిప్రాయాలను వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఏది ఏమైనా మహిళా రిజర్వేషన్ బిల్లు రాజకీయంగా కొత్త సమీకరణాలకు దారితీస్తుండగా.. విపక్ష ఐక్యతకు ఇది పరీక్ష కాలంగా మారింది. మహిళల రిజర్వేషన్ల అమలు, నియోజకవర్గ పునర్విభజన బిల్లులపై కాంగ్రెస్ నేత సోనియా గాంధీ తాజాగా స్పందించారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు స్పందిస్తూ తమ పార్టీ వైఖరిని ముందే తెలియజేశామని అన్నారు. ఈ విషయంలో అదనంగా తాను చెప్పాల్సిందేమీ లేదని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బిల్లులను గురువారం కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ మేఘ్‌వాల్, హోం మంత్రి అమిత్‌షా లోక్‌సభ ముందుకు తీసుకొచ్చారు. 131వ రాజ్యాంగసవరణ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులను మంత్రి మేఘ్‌వాల్ ప్రవేశపెట్టగా, కేంద్రపాలిత ప్రాంతాల్లో నియోజకవర్గాలకు సంబంధించిన బిల్లును అమిత్ షా సభ ముందు పెట్టారు. బిల్లులను అనుమతించాలా? వద్దా? అన్న అంశంపై ఓటింగ్ జరగ్గా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు.



## కొండ్ర ఉదయ్ మాదిగకి దళిత రత్న అవార్డు

**మంచిర్యాల, ఏప్రిల్ 16(నినాదం):**

మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని నస్పూర్ పట్టణానికి చెందిన కొండ్ర ఉదయ్ మాదిగ దళిత రత్న అవార్డు అందుకున్నారు. గత కొన్ని ఏళ్ల నుంచి దళితుల హక్కుల కోసం అనేక పోరాటాలు చేయడంతో ప్రభుత్వం ఆయన్ని దళిత రత్న అవార్డుకు ఎంపిక చేసింది. ఆయన మాదిగ స్టూడెంట్ ఫోరమ్ (ఎం ఎస్ ఎఫ్) ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఇన్చార్జిగా పనిచేస్తున్నారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గారి 135 జయంతి రోజున హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, దివ్యంగుల శాఖ మంత్రివర్యుల అడ్లూరి లక్షణ్ ఆదేశాల మేరకు జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చర్మెన్ మేతరీ రోజరాణి చేతుల దళిత రత్న అవార్డు అందించారు. ఈ సందర్భంగా కొండ్ర ఉదయ్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమకారునిగా మరియు వర్గీకరణ కోసం చేసిన సేవలు చూసి నాకు దళిత రత్న అవార్డు వచ్చిందని పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టీ దివ్యాంగుల శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్, 135 అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కో- చైర్మన్ గుమ్మడి సుదర్శన్ బాబు మరియు వైస్ చైర్మన్ రోజరాణి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల యొక్క భవిష్యత్ కోసం వారు ఉన్నత స్థాయి కి ఎదగడం కోసం నా వంతు కృషి చేస్తానని విద్యార్థులకు కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేసాం ఇకముందు కూడా విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం పాటుపడుతానని తెలిపారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించిన అసదుద్దీన్ ఒవైసీ

- ఇది ముస్లిం ప్రాతినిథ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపణ

**ఢిల్లీ, ఏప్రిల్ 16, (నినాదం) :**



పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును మజ్లిస్ పార్టీ వ్యతిరేకించింది. పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ఈ రోజు మూడు కీలక బిల్లులను ప్రవేశపెట్టింది. సభలో వివిధ పార్టీలు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించాయి. మజ్లిస్ పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించారు. ఈ బిల్లును నిరసిస్తూ ఆయన సాహిర్ లుధియాన్వి రాసిన ఒక కవితను లోక్ సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లును సభలో ప్రవేశపెట్టడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఈ చర్య మహిళా రిజర్వేషన్‌కు సంబంధించినది కాదని, ముస్లిం ప్రాతినిథ్యాన్ని తుడిచివేసే చర్య అని ఆరోపించారు. ఈ బిల్లు జనాభా ఎక్కువగా ఉన్నరాష్ట్రాలకు మరింత అధికారం ఇస్తుందని అన్నారు. డీలిమిటేషన్ బిల్లుపై ఆయన మాట్లాడుతూ, బిల్లు ప్రజాస్వామ్య, సమాఖ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. దక్షిణాది ప్రాంతాలకు సభలో ప్రాతినిధ్యం లేకుండా ఈ బిల్లు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, డీలిమిటేషన్ బిల్లును కాంగ్రెస్, ఎస్పీ, డీఎంకే సహా వివిధ పార్టీలు వ్యతిరేకించాయి.